# బాలమిత్ర

## జన్మభూమి

ఏ దేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా, ఎవ్వరెదురైన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము;

ఏ పూర్వ పుణ్యమో, ఏ యోగబలమో
జనియించినాడవీ స్వర్గఖండమున
ఏ మంచి పూవులన్ ప్రేమించినావో
నినుమోసె యీ తల్లి కనక గర్భమున.

లేదురా ఇటువంటి భూదేవి యెందు
లేరురా ఇటువంటి పౌరులింకెందు
సూర్యుని వెలుతురుల్ సోకునందాక
ఓడల జెండాలు ఆడునందాక -

అందాకగల ఈ అనంత భూతలిని
మన భూమి వంటి చల్లని తల్లిలేదు
పాడరా నీ తెల్గు బాలగీతములు
పాడరా నీ వీర భావ భారతము;

తమ తపస్సులు ఋషుల్ ధారవోయంగ
శౌర్యహారము రాజచంద్రులర్పింప
భావ సూత్రము కవి ప్రభువు లల్లంగ
రాగ దుగ్ధము భక్తరత్నముల్ పిదుక;

దిక్కుల కెగదన్ను తేజమ్మువెలుగ
రాళ్ళ తేనియలూరు రాగాలు సాగ
జగముల నూగించు మగతనం బెగయ
సౌందర్యమెగ బోయు సాహిత్యమలర;

వెలిగినదీ దివ్య విశ్వంబు పుత్ర
దీపించె నీ పుణ్యదేశంబు పుత్ర
పొలముల రత్నాలు మొలిచెరా యిచట
వార్ధిలో ముత్యాలు పండెరా యిచట;

పృథివి దివ్యౌషధుల్ పిదికెరా మనకు
కానల కస్తూరి కాచెరా మనకు
అవమానమేలరా? అనుమానమేల?
భారతీయుడనంచు భక్తితో పాడ.

\- రాయప్రోలు సుబ్బారావు గారు.


## బొమ్మరిల్లు

\- వాసంతి మాఘుపు.

చిట్టి చిట్టి మిరియాలు
చెట్టు క్రింద పోసి
పుట్టమన్ను తెచ్చి
బొమ్మరిల్లు కట్టి
అల్లం వారి ఇంటికి
చల్లకోసం వెళితే
అల్లం వారి కుక్క
భౌ భౌ మన్నది
నా కాళ్ళ గజ్జలు
ఘల్లు ఘల్లు మన్నవి

### Can you find the word?

1. This word consists of 5 characters, which is a furniture item.
2. Ignoring first character, it is a part of human body.
3. Ignoring first two characters, it is formless, invisible substance filled in almost every place around us.




**Across :**

1. A planet in our Solar system (4)
5. Thick mist that is difficult to see through. (3)
7. Grows in soil. Not as big as tree. Ends with an insect. (5)
9. Alloy of mercury; Soft pliable mixture. (7)
12. Abbreviation of Junior. (2)
13. Male ruler of a country. (4)
14. Second, Third, Fourth, Sixth characters missed in 'Ultimate'. (4)
16. Not 'new', but '---' (3)
17. Snakes 'Crawl', Birds '---' (3)
18. USA national symbol is a '----' Eagle. (4)
21. Slippery liquid that will not dissolve in water, you can find in 'Coil'. (3)
22. A floating vessel in sea or ocean, find it in 'Friendship'. (4)

**Down :**

1. Abbreviation of 'Madhya pradesh' or 'Member of Parliament'. (2)
2. We set it up to get up in the morning, warning sound in emergency. (5)
3. Male sheep, abbreviation of computer part, Part of 'Across 1' in reverse order. (3)
4. A reptile thin, long and no legs. Eats rats. (5)
6. Sticky substance. (3)
8. Common letters in 'List' and 'Light', jumbled. (3).
10. Not 'short', but '----', turned upside down. (4)
12. Very large thing. A jet aircraft. (5)
15. Tax paid for the use of a public road or harbour etc. (4)
19. Abbreviation of 'Air India'. (2)
20. Units to tell power of an engine. (2)

**Answers can be sent to the below address or e-mail on or before June 15.**

**e-mail : susri@sanghamitra.org**
**Mailing Address: Editor, Sanghamitra, 12450 Lyric Ct. Saint Louis, MO 63146.**

## Can you answer?

1. A body part in a 'bear'. (3)
2. Figure out two animals in 'carrot', one of them is prey to the other. (3, 3)
3. What food is available in a 'bunny'. (3)
4. What is a play aid in a 'ballot'? (4)
5. You can expect this in one of the seasons hiding in 'train'? (4)

Answers :
1. Ear 2. Rat, Cat 3. Bun 4. Ball 5. Rain

Earth provides enough to satisfy every man's need, but not every man's greed.
- Mahatma Gandhi.